అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231

సంపుటి - 04 సంచిక - 267 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ ఆదివారం 27 అక్టోబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 16 వెల రూ. 6/-

# సన్నవడ్లకు రూ.500 బోనస్ వర్తింపు

- ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు
- మెట్రో మార్గాల విస్తరణకు ఆమోదం
- ఉద్యోగులకు రెండు డీఎల చెల్లింపు
- ములుగులో గిరిజన వర్సిటీకి211 ఎకరాల భూమి
- గోషామహల్‌లో ఉస్మానియా నిర్మాణం
- పలు నిర్ణయాలకు కేబినేట్ ఆమోదం

2లో..



**హైదరాబాద్ అక్షర విజేత**
రాష్ట్రంలో రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సన్న వడ్లకు రూ.500 బోనస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ధాన్యం సేకరణకేంద్రాల ఏర్పాటకు మంత్రిమండలి ఆమోదించింది. అలాగే మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టులకు కూడా కేబినేట్ ఆమోదం తెలిపింది. నాగోల్, ఎల్‌బి ఆనగర్, హయత్‌నగర్,శంషాబాద్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై చర్చించింది. ఇప్పటివరకూ వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై చర్చించింది. ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ వర్శిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమిని

## ఫిలిప్పీన్స్‌లో తుఫాను బీభత్సం

- 115 మంది మృతి.. పలువురు గల్లంతు



**తాలిసే:** ఫిలిప్పీన్స్‌లో ఉష్ణ మండల తుఫాను ట్రామీ బీభత్సం సృష్టించింది. దీని కారణంగా భారీ వరదలు రావడమే కాక, పలు చోట్ల కొండ చరియలు విరిగిపడటంతో 115 మందికి మరణించగా, వందలాది మంది గల్లంతయ్యారు.పలు ప్రాంతాల్లో చిక్కుకుపోయిన బాధితులను రక్షించేందుకు విపత్తుల నివారణ బృందాలు ప్రయత్నిస్తున్నట్టు అధ్యక్షుడు మార్కోస్ శనివారం తెలిపారు. ఫిలిప్పీన్స్ వాయువ్య ప్రాంతాన్ని శుక్రవారం ట్రామీ బలంగా తాకడంతో 81 మంది మరణించగా, 34 మంది గల్లంతయ్యారు. మనీలా ఆగ్నేయ ప్రాంతంలో తుఫాన్, భారీ వర్షాలకు పలువురు మరణించారు.

## తెలంగాణలో ఎక్కడా మంచినీటి సమస్య రావద్దు

- స్వచ్ఛమైన మంచి నీటినే సరఫరా చేయండి
- మిషన్ భగీరథా నిర్వహణలో లోపాలు రాకూడదు
- అధికారులతో సమిక్షలో మంత్రి సీతక్క ఆదేశాలు



4లో..

**హైదరాబాద్ అక్షర విజేత**
తెలంగాణలో ఎక్కడా తాగునీటి సరఫరాలో సమస్య రానీయ కూడదని మంత్రి సీతక్క ఆదేశించారు. శుద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. కోట్లాదిమంది ప్రాణాలు మిషన్ భగీరథ సిబ్బంది చేతిలో ఉన్నాయని.. అందుకే అధికారులు అంతా బాధ్యతతో పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గత వేసవికాలంలో నీటి ఎద్దడి ఉన్నా ఎలాంటి సమస్య లేకుండా తాగునీటిని అందించామని స్పష్టం చేశారు. 13456 మంచినీటి సహాయకులకు శిక్షణ ఇచ్చామని గుర్తుచేశారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్‌ను త్వరలో అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో జిల్లాల వారీగా అధికారులతో మంత్రి సీతక్క శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల

## ఫిబ్రవరి 12నుంచి మేడారం మినీ జాతర

**ములుగు,అక్షర విజేత**
దక్షిణభారత కుంభమేళాగా ఖ్యాతి గాంచిన ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క, సార లమ్మల మినీ జాతర తేదీలు ఖరారయ్యాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12 నుంచి నాలుగు రోజులపాటు ఈ మినీ జాతర జరగనుంది. రెండేళ్లకోసారి

2లో



## మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీకి ఆప్ దూరం..

- మిత్రపక్షాల కోసం కేజ్రీవాల్ ప్రచారం



**ముంబై:అక్షర విజేత,**
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకూడదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నిర్ణయించింది. అయితే ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ), శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ-ఎస్పీ, కాంగ్రెస్‌తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవీఏ) కూటమికి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రచారం చేయనున్నారు. ఆప్ నేత, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఈ విషయాన్ని శనివారం తెలిపారు. 'పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మహారాష్ట్ర ఎన్నికల్లో ఎంవీఏ అభ్యర్థుల కోసం ప్రచారం చేస్తారు. ఆమ్ ఆద్మీ పార్టీ మహారాష్ట్రలో పోటీ చేయదు' అని ట్వీట్ చేశారు.

## పోలీసుల ఆందోళనల వెనక కుట్రలు



4లో..

- పోలీస్ ఉన్నతాధికారుల అనుమానం
- ఆందోళనలుచేస్తేకఠిన చర్యలు తప్పవు
- రాష్ట్ర డిజిపి జితేందర్ ప్రకటన విడుదల

## అమెరికాలో అక్రమంగా భారీతీయుల తిష్ట

- ప్రత్యేక విమానంలో వెనక్కి పంపిన యూఎస్

**వాషింగ్టన్,:అక్షరవిజేత,**
అమెరికాలో అక్రమ వలసదారులను నియంత్రించాలని యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ (డీహెచ్‌ఎస్) ప్రయత్నిస్తుంది. ఇందులోభాగంగా తమ దేశంలో అక్రమంగా ఉంటున్న భారతీయులను వెనక్కి పంపించినట్లు డీహెచ్‌ఎస్ పేర్కొంది. అక్టోబరు 22న ప్రత్యేక విమానంలో వీరిని

4లో..

# సన్నవడ్లకు రూ.500 బోనస్ వర్తింపు

కేటాయించాలని నిర్ణయించింది. అలాగే, మద్దూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడానికి ఆమోదం తెలిపింది. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంపుపైనా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలిచ్చింది. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా ఆస్పత్రి పునఃనిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీపావళి పండుగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒక డీఏ వచ్చే నెల వేతనంతో.. మరో డీఏ మార్చిలో ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించింది. పండుగ వేళ పెండింగ్‌లో ఉన్న రెండు డీఏ విడుదలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీఏల విడుదలతో పాటు ఈ భేటీలో కేబినెట్ మరికొన్ని కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీకి ఎకరా రూ.250 చొప్పున 211 ఎకరాల భూమి కేటాయింపు, ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపుకు మంత్రి మండలి ఒకే చెప్పింది. దీంతో పాటుగా.. ఏటూరు నాగారాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. దీంతో ఏటూర్ నాగారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు బాణా సంచాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఇదిలా వుంటే అటు, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి మండిపడ్డారు. నరెడ్కో నిర్వహిస్తోన్న ప్రాపర్టీ షోను శనివారం ఆయన సందర్శించారు. మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నిర్వాసితులకు వారు ఉండే చోట



అద్భుతమైన టవర్స్ నిర్మించి.. వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు. మూసీ నిర్వాసిత మహిళలతో పాటు నగరంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. మరోవైపు, స్థిరాస్తి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్యాంకర్లతో చర్చించి వారికి రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రాపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వరిదాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలంలోని నూకపెల్లి, రాజారాం పోతారం,గొల్ల పల్లి,మద్దుట్ల,ఓ బులపుర్ గ్రామాలలో ఏఎంసి చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శనివారం వరిదాన్యకొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో పోతరం పిఎసిఎస్ ఛైర్మెన్ అయిలేనేని సాగర్ రావు, నుకపెల్లి పిఎసిఎస్ ఛైర్మెన్ మధుసూదన్ రావు,మాజీ జడ్పిటిసి రామమోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి,దారం ఆదిరెడ్డి,బత్తిని శ్రీనివాస్ గౌడ్,మ్యాక లక్ష్మన్, ముత్యాల నరసింహారెడ్డి,అల్లూరి రాజశ్వరరెడ్డి,నేరెళ్ల సతీష్ రెడ్డి,శనిగరపు తిరుపతి,మిట్టి శ్రీనివాస్, నాయకులు మోతుకుల నర్సయ్య, బాబు,మాజీ ఎంపీటీసీలు వలీ మొహమ్మద్, నారాయణ, ఏఎంసీ డైరెక్టర్ కనకట్ల జలంధర్,నాయకులు,రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం నిత్య దూప దీప కిట్ల పంపిణి




**అక్షరవిజేత,దేవరకొండ**

చందంపేట మండలం పోలె పల్లి శ్రీ సీతా రామాంజనేయ స్వామీ కనక దుర్గా దేవాలయాలకు గాగిలాపురం గ్రామం శ్రీ సీతారామాంజనేయ భవాని శంకరదేవాలయం కనక దుర్గా దేవాలయాల పెద్దమ్మ దేవాలయం లో దూప దీపమ్ నిర్వహణ కై పూజ సామాగ్రి కిట్ దాన ధర్మ చార్టబుల్ ట్రస్ట్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో అందజేయనైనది సనాతన ధర్మాన్ని సనాతన సమ్ప్రుతినీ ఔనాత్యాని రక్షించే విధంగా దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలోగ్రామీణ ప్రాంతం లోని దేవాలయాలకు పూజ సామాగ్రి విగ్రహ ప్రతిష్ట విగ్రహాల పంపిణి ఈ చార్టిఆధ్వర్యం నిర్వహించడం జరుగు తున్నాయి పోలెపల్లి గాగిలాపురం గ్రామం వెంకట్ నాయక్ తండా లోని శ్రీ సీతారామంజనేయా స్వామి దేవాలయం కనక దుర్గా అమ్మవారి దేవాలయంపెద్దమ్మ దేవాలయం వెంకట్ నాయక్ తండా తుల్జా భవాన దేవాలయాలలో ట్రస్ట్ ప్రతినిధి గోలి రాంరెడ్డి గారి ద్వారా ఆయా దేవాలయాల బావోజి దేవోజులకు తండాలలో ఉన్న దేవాలయాలకు అందజేశారు

## రోడ్లకు మరమ్మత్తులు



**అక్షర విజేత మల్యాల కొండగట్టు**

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని బజరంగదళ్ యూత్ ఆధ్వర్యంలో శనివారం వర్షాల కారణంగా పాడైన రోడ్లకు మరమ్మత్తులు చేశారు. యూత్ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

## మంచిర్యాలలో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు




**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

మంచిర్యాల జోన్ పరిధిలోని సీసీ నస్పూర్లో ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ అందుబాటులోకి వచ్చింది హత్య మానభంగం దోపిడీ కేసులు అనుమానాస్పద మరణాల్లో కారణం తెలుసుకోవడంలో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కీలకపాత్ర పోషించనుంది మంచిర్యాల ఆసిఫాబాద్ ఆదిలాబాద్ పెద్దపల్లి జిల్లాల కు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు నాలుగు జిల్లాల పోలీస్ అది మంచిర్యాలలో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు

# అమెరికాలో అక్రమంగా భారీతీయుల తిష్ట

భారత్‌కు పంపినట్లు తెలిపింది. భారత ప్రభుత్వ సహకారంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు అమెరికా వెల్లడించింది. 'చట్టబద్ధత లేకుండా అమెరికాలో ఉంటున్న భారతీయ పౌరులను వెనక్కి పంపాలని నిర్ణయించుకున్నాం. వలస వచ్చిన ప్రజలు స్మగ్లర్ల చేతిలో బందీలు కాకుండా ఉండేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నాం' అని డీహెచ్ఎస్ సీనియర్ అధికారి క్రిస్టీ ఎ.కనెగాల్లో పేర్కొన్నారు. గత జూన్ నెలలో ది బోర్డర్ ప్రెసిడెన్షియల్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. అమెరికా నైరుతి సరిహద్దుల్లో అనధికారిక వలసలు 55 శాతం తగ్గినట్లు డీహెచ్ఎస్ గుర్తించింది. ఈ క్రమంలోనే 2024 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 1,60,000 మంది అక్రమ వలసదారులను వెనక్కి పంపినట్లు తెలిపింది. 495కు పైగా ప్రత్యేక విమానాల్లో 145 దేశాలకు చెందిన వలసదారులను వెనక్కి పంపింది. వీరిలో భారత్‌తో పాటు కొలంబియా, ఈక్వెడార్, పెరూ, ఈజిప్ట్, మారిటానియా, సెనెగల్, ఉజ్బెకిస్థాన్, చైనా దేశాల పౌరులు ఉన్నారు. ఈ చర్యలు కఠినమైన సరిహద్దు సమస్యలను పరిష్కరించడం, అక్రమ వలసలను నియంత్రించడంతో పాటు చట్టబద్ధమైన వలసల మార్గాలను ప్రోత్సహించేందుకేనని అమెరికా వెల్లడించింది.

### తెలంగాణలో ఎక్కడా మంచినీటి

# సమస్య రావద్దు

వారీగా గ్రామీణ మంచి నీటి సరఫరా వ్యవస్థ పనితీరుపై సమీక్షించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... రిజర్వాయర్లలో సరిపోయినంత నీటి నిల్వలు ఉన్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లోకల్ సోర్స్‌ల మీద దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఐదు, ఆరు నియోజకవర్గాలను ఒక యూనిట్‌గా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు వస్తున్నా ప్రజలు బోర్లు వేయించాలని, ఆర్వో ఎ÷-లాంట్లు ఏర్పాటు చేయాలని కోరారు. మిషన్ భగీరథపై వేల కోట్లు ఖర్చుపెట్టిన తర్వాత బోర్ల మీద, ఆర్వో ప్లాంట్ల మీద ప్రజలు డిపెండ్ అవుతున్నారని అన్నారు. ఆ విధానం పోయేలా మిషన్ భగీరథ సిబ్బంది పని చేయాలి. మిషన్ భగీరథ నీళ్లపై ప్రజలకు నమ్మకం కలిగించాలి. ప్రతి గృహానికి నల్లా నీరు అందేలా చర్యలు చేపట్టాలి. మిషన్ భగీరథ ట్యాంకులను తరచూ శుభ్ర పరచాలి. మిషన్ భాగీరథ పైప్ లైన్ల లీకేజీని అరికట్టాలి. తాగునీటి సరఫరాపై అన్ని గ్రామాల నుంచి నెలవారీగా నివేదికలు తెప్పించండి.నీటి సరఫరాలో సమస్య తలెత్తుతున్న ఉట్నూర్ వంటి ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని డిప్యూట్ చేయండి. క్షేత్రస్థాయిలో ఏ చిన్న సమస్య తలెత్తినా పై అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఏ నెలలో ఏ పని చేయాలో క్యాలెండర్‌ను రూపొందించు కోవాలి. ప్రతి ఏఈ చేతిలో యాక్షన్ ఎ÷-లాన్ ఉండాలి. ఆయా గ్రామాల్లో ఏదన్నా సమస్యతో మిషన్ భగీరథ నీరు రాకపోతే ప్రత్యామ్నాయం చేసుకోవాలి. మోటు పాట్లు సవరించుకొని పనితనాన్ని మెరుగుపరుచు కోవాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ఫిబ్రవరి 12నుంచి మేడారం మినీ జాతర

మేడారం మహా జాతర జరుగుతుండగా.. అధిక సంఖ్యలో భక్తులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. వనంలో కొలువైన వనదేవతలు జనం మధ్యకు రావడంతో అడవి అంతా జనసంద్రమవుతుంది. మహా జాతర జరిగిన మరుసటి సంవత్సరం చిన్న జాతర నిర్వహించడం

### దండుపాళ్యం బ్యాచ్‌లా

# బిఆర్ఎస్ సోషల్ మీడియా

### - కేటీఆర్, హరీష్ రావులకు మతి భ్రమించింది

### - టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్,అక్షర విజేత**

బిఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం బ్యాచ్‌లా మారిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టనని హెచ్చరించారు. తాను కలెక్టర్‌ను తిట్టినట్టు వీడియో క్రియేట్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనపై ట్రోల్ చేసేవాళ్లు దొరికితే బట్టలూడదీసి కొడతానని జగ్గారెడ్డి వార్నింగ్ ఇచ్చారు. బిఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులపై జగ్గారెడ్డి విరుచుకు పడ్డారు. వారిద్దరికీ మతిభ్రమించిందని దుయ్యబట్టారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. అధికారం లేక కెటిఆర్, హరీశ్ రావు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని ఫైరయ్యారు. ఇక, మహిళా కలెక్టర్‌పై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఓ కలెక్టర్‌కు తాను ఫోన్ చేస్తే ఎత్తలేదని, దీంతో తనకు కోపం వచ్చి తిట్టానంటూ బహిరంగంగానే చెప్పారు. కలెక్టర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. దీనిపై జగ్గారెడ్డి మరోసారి స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత కలెక్టర్‌ను ఉద్దేశించి కాదని.. గత ప్రభుత్వ హయాంలో కలెక్టర్లపై వ్యాఖ్యలు చేసినట్లు ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో ఇద్దరు కలెక్టర్‌లకు పది సార్లు ఫోన్ చేసినా ఎత్తలేదు.. వాళ్ళని తిట్టాను..

తప్పేంటి. నేను తిట్టింది గత ప్రభుత్వంలో... ఇప్పుడు కాదు' అంటూ వివరణ ఇచ్చారు.అలాగే.. బీఆర్ఎస్ సోషల్ మీడియాపైనా జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ సోషల్ మీడియా దండుపా ళ్యం ముఠాలాగా తయారైందంటూ విరుచుకుపడ్డారు. అధికారం కోల్పోవడంతో కేటీఆర్, హరీష్ రావుకు పిచ్చిపట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా చర్యలతో కేటీఆర్, హరీష్ రావులు తిట్లు తింటున్నారన్నారు.

అమెరికా, సింగపూర్‌ల నుంచి సోషల్ మీడియా నడపడం కాదని... దమ్ముంటే ధైర్యంగా ముందుకు రావాలన్నారు. సోషల్ మీడియా నడిపేది ఎవడో తెలిస్తే ఖైరతాబాద్ సెంటర్లో బట్టిలిప్పి కొడతా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై పోరాడితే తప్పులేదని.. కానీ వ్యక్తిగత అంశాలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా ట్రోల్ చేస్తోందన్నారు. సీఎం వ్యాఖ్యలు అనని అన్నట్టుగా ప్రచారం చేస్తున్నారన్నారు. ఈరోజు వార్నింగ్ ఇస్తున్నా తేడా వస్తే తాట తీస్తా. రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి ఫైటర్స్.. బీఆర్ఎస్ నేతలు ఇలానే వ్యవహరిస్తే మా సోషల్ మీడియాను రంగంలోకి దింపుతాం. కేటీఆర్ డబుల్ లచ్చా. చిట్టి నాయుడు కాదు... రేవంత్ రెడ్డి గట్టి రెడ్డి. రేవంత్ రెడ్డి తన ఛాంబర్లో తొడగొడితే కేటీఆర్‌కు కాళ్ళు వణుకుతాయి. జగ్గారెడ్డి మాటే శాసనం అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తనకు కోపం వస్తే ఇలాగే ఉంటుందని అన్నారు.

# దేవరకొండ నియోజక వర్గంలోని చంద్రారెడ్డి సేవలు చిరస్మరణీయం వడ్త్య దేవేందర్ నాయక్ ....





**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
డిండి మండలం వావిల్ కోల్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ కీ. శే. పేర్వాల చంద్రారెడ్డి దశదిన కర్మను పురస్కరించుకుని నేడు వారి స్వగ్రామంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, యంపీపి జాని యాదవ్, కలిసి హాజరై చంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన. దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా జీవితంలో చంద్రారెడ్డి చేసిన సేవలను చిరస్మరణీయమైనవని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ ఎప్పటికీ ఆదర్శంగా నిలిచిపోతుందని అన్నారు. ప్రజా ప్రతినిధిగా, ఆదర్శ భావాలు కలిసిన గొప్ప వ్యక్తిగా, మానవతా వాదిగా ఆయన వ్యక్తిత్వం నేటి యువకులకు అనుసరణీయమైనదని కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి హనుమంతు రెడ్డి, యాదగిరిరావు, మాజీ సర్పంచ్ దామోదర్ రావు, మాజీ ఎంపిటిసి మహాలక్ష్మయ్య, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ఎక్కిన పోలీస్ కుటుంబాలు.బేటాలియన్ పోలీస్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు ధర్నా.

## మహేశ్వరం డిసిపి సునీత రెడ్డితో వాగ్వాదానికి దిగిన పోలీస్ కుటుంబ సభ్యులు.

# ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలి అని డిమాండ్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై టి.జి.ఎస్.పి 3వ బెటాలియన్ కానిస్టేబుల్, కుటుంబ సభ్యులుతో కలిసి ఎక్ పోలీస్ విధానన్ని అమలు చేయాలంటూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. భారీగా మొహరించిన్న పోలీసులు, మహేశ్వరం డీసీపీకి కుటుంబ సభ్యుల మధ్య వాగ్వాదం. డీసీపీ ఆగ్రహం వ్యక్తం చేయడం తో ఒక్క సరిగా ఉద్రుత పరిస్థితి ఏర్పడింది. ఇబ్రహీంపట్నం సాగర్ పై భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. ఈ






సందర్భంగా పోలీసులు ఉద్యోగుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఉద్యోగం పేరుతో సరైన సౌకర్యాలు కల్పించకుండా పని భారం ఒత్తిడితో అనారోగ్యాల పాలవుతున్నారని, కనిసం డెలివరి సమయంలో కూడా భర్త దగ్గర లేకపోవడం చాల బాధాకరమని బెటాలియన్ పోలీసు సిబ్బంది కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. బెటాలియన్ వ్యవస్థలో ఫటిక్ పేరుతో చేసే వెట్టి చాకిరీ నశించాలని ఉన్నతాధికారుల ఇండ్లలో బానిస బతుకుల నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగం పేరుతో ఇంటికి సమయానికి రాకపోవడంతో పిల్లలు గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల తరహాలో మన రాష్ట్రంలోనూ ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని, బ్రిటిష్ కాలం నాటి విధి విధానాలను ప్రస్తుత కాలానికి మార్చి ఒకే చోట ఐదు సంవత్సరాలు పోస్టింగ్ ఇచ్చి, వారి ఫ్యామిలీ కూడా సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోమ్ శాఖ మీచేతుల్లోనే ఉంది. తమ బ్రతుకులు కూడా సీఎం చేతుల్లోనే ఉన్నాయ్ అంటూ నినాదాలు చేస్తూ ఫ్లికార్డ్స్ తో ప్రదర్శన చేస్తూ హెూం శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి, విధి విధానాలు, జీవనశైలి ఒకే విధంగా ఉండాలని, డిమాండ్ చేశారు.

## తాటికుంట గ్రామ అంగన్వాడి సెంటర్ లను ఆకస్మిక తనిఖీ చేసిన ఐసిడిసి అధికారులు

**అక్షర విజేత గద్వాల్ /మల్దకల్:**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రమంలోని ఈసీసీ డే సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిసి అధికారులు డిడబ్ల్యూఓ సుధారాణి, సిడిపిఓ నాగరాణి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరుపట్టీక, పిల్లల బరువు, ఎత్తు నమోదు రిజిస్టర్, ఆహార పదార్థాల స్టాకు రిజిస్టర్, వ్యాక్సినేషన్ రిజిస్టర్లను పరిశీలించారు. నమోదు చేసిన ప్రకారం చిన్నారుల బరువు, ఎత్తులను స్వయంగా సమీక్షించారు. గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న టీహెచ్ఆర్ సక్రమంగా అందుతున్నాయా లేదా అని గ్రామ మహిళలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలు జోరుగా ఆటపాటలతో సమాధానాలు ఇచ్చారు పిల్లల జోరుని చూసి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రాబోయే రోజులలో ప్రజలకు అంగన్వాడీల మీద మరింత నమ్మకం కలిగేలా చేయాలనీ అంగన్వాడి టీచర్లకు డిడబ్ల్యూఓ సుధారాణి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి



టీచర్లు మంజుల, లక్ష్మి, ఆయా అనంతమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డ్ ఆఫీసర్ జయరామ్ పై జరిగిన దాడిని ఖండిస్తూ ఖమ్మం వార్డ్ ఆఫీసర్స్ నిరసన

**అక్షర విజేత ఖమ్మం :-**
శుక్రవారం రోజున వనపర్తి జిల్లా కొత్తకొట మునిసిపల్ కార్యాలయం నందు మేనేజర్ సమక్షంలో కొత్తకొండ మునిసిపల్ చైర్ పర్సన్ భర్త అయిన పొగాకు విశ్వేశ్వర్ అకారణంగా వార్డ్ ఆఫీసర్ అయిన మామిండ్ల జయరాములు ని వివాదంలో ఉన్న ఫైల్ మీద సంతకం పెట్టమని ఒత్తిడి చేయడంతో జయ రాములు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఫైలును నేను సంతకం చేయను అని చెప్పడంతో నేను చెప్పిన పని చేయవా అని చైర్ పర్సన్ భర్త అయినా పొగాకు విశ్వేశ్వర్ వార్డు అధికారి జయరాములు ని అహంకారపూరిత ధోరణి తో సాక్షాత్తు మున్సిపల్ మేనేజర్ సమక్షంలో కొట్టడం జరిగింది . ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఖమ్మం నగర పాలక కార్యాలయంలోని వార్డు ఆఫీసర్లు అందరు భోజన విరామ సమయం లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు . అకారణంగా, అహంకార పూరిత ధోరణి తో మా తోటి వార్డు అధికారిని కొట్టి ఈ సంఘటనకు కారణమైన వనపర్తి జిల్లా కొత్తకొట మునిసిపల్ చైర్ పర్సన్ భర్త పొగాకు విశ్వేశ్వర్ ను చట్టరీత్యా శిక్షించాలని , అతని పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని , ఆన్ డ్యూటీ లో ఉన్న ఉద్యోగస్తులకు రక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు . తదనంతరం ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం వార్డ్ ఆఫీసర్లు వస్రం , సైదులు , లింగరాజు , సురేందర్ , బిక్కం , అప్పయ్య , రమేష్ , మల్లయ్య , శ్రీదేవి , హైమావతి , మాధవ్ , శ్రీనివాస రావు , పల్లవి , జోష్ణ , సాయి తదితర వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు .

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మీటర్లను వెంటనే ఫిట్ చేయాలని కరెంటు వినతిపత్రం ఇచ్చిన భారతీయ జనతా పార్టీ నాయకులు....



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
కార్యక్రమాన్ని ఉద్దేశించి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి జల్ద భాస్కర్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయి మూడేళ్లు కావస్తున్న ఇప్పటివరకు కూడా కరెంటు మీటర్లు లేక మరియు రోడ్లు మరియు మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కావున డబల్ బెడ్ రూమ్ సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి మీటర్లను వాటర్ సప్లై ను సిసి రోడ్లను వెంటనే నిర్మించాలని, భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు అవ్వారి శేఖర్, రమేష్, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యం లో 353వ రోజు అన్నదాన కార్యక్రమం




**అక్షర విజేత నర్సంపేట**
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాకు చెందిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున బుర్ర నరేష్ – దివ్య దంపతుల కుమారుడు " బుర్ర సాత్విక్ " పుట్టినరోజు సందర్భంగా బుర్ర నరేష్ – దివ్య దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం వృద్ధులకు 353వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుర్ర నరేష్ – దివ్య , బుర్ర సాత్విక్ , బుర్ర సహస్ర , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవికుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ పాల్గొన్నారు,ం

## దేవరకొండ బీసీ ఆత్మీయ సమ్మేళన జయప్రదం చేయండి.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ పిలుపు...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
దేవరకొండ పట్టణంలో డిండి రోడ్డు వైష్ణవి ఫంక్షన్ హాల్ నందు ఈనెల 28 సోమవారం నాడు బీసీల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకుంటున్నాము. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విచ్చేయుచున్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం బీసీల ఆత్మగౌరవమైన స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు,చట్టసభలో రిజర్వేషన్లు, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు, జీవో నెంబర్ 29 పై చర్చ జరుగుతుంది. కావున నియోజకవర్గంలో ఉన్నటువంటి బీసీలందరూ ఉదయం 10 గంటలకు హాజరై విజయవంతం తెలిపారు.బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలో ఉన్నటువంటి వివిధ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు, మహిళ, యువజన, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.ం

## సిపిఎం గ్రామ కార్యదర్శిగా పరికి మధుకర్ ఎన్నిక

**అక్షర విజేత చెన్నారావుపేట**
చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామ భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) సిపిఎం గ్రామ కార్యదర్శిగా పరికి మధుకర్ ను పార్టీ సభ్యులందరూ కలిసి శుక్రవారం రోజున జరిగిన గ్రామ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సిపిఎం మండల కార్యదర్శి నవీన్ల స్వామి తెలిపారు, ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ ఎర్రజెండా అభివృద్ధికై నాపై నమ్మకంతో గ్రామ కార్యదర్శిగా ఎన్నుకున్న పార్టీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, పార్టీ అభివృద్ధి తో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉంటారని ఆయన అన్నారు.



# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

## జిల్లా డిఆర్వో వై.వి.గణేష్

**అక్షరవిజేత హన్మకొండ బ్యూరో చీఫ్**

ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని హనుమకొండ జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ అన్నారు.

శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాలు లో యువత మత్తు పదార్థాల నియంత్రణపై హనుమకొండ జిల్లా డి.ఆర్.ఓ వై.వీ గణేష్, సెంట్రల్ జోన్ డిసిపి సలీమా, ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నియంత్రణ కు తీసుకుంటున్న చర్యలపై అధికారులు వివరించారు.

అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవడంలో తమ కుటుంబీకుల బాధ్యత కీలకం అని అన్నారు. తమ పిల్లల ఆహారపు అలవాట్లపై



ప్రతి రోజు నిఘా ఉండాలన్నారు. ఎదిగే టీనేజ్ పిల్లల పట్ల తల్లిదండ్రుల ప్రత్యేక శ్రద్ధ అవసరం అని అన్నారు. చదువు చెప్పే టీచర్ తమ విద్యార్థి యొక్క ఆలోచన విధానాలు , వారి వ్యవహార శైలి , అలవాట్ల పై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. మత్తు పదార్థాలకు అలవాటు అయిన విద్యార్థిని దగ్గరలో ఉన్న అధికారుల దృష్టి కి తీసుకొని వెళ్ళి వారిని రి-హాబిలిటేషన్ సెంటర్లకు తీసుకెళ్ళి చికిత్స అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి పాఠశాల, కళాశాల పరిసర ప్రాంతాలలో ఉన్న పాన్ షాప్స్ , చిన్న చిన్న సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల నిరంతర నిఘా ఉండేలా చూసుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల అరికట్టడం



లో పోలీసులదే ముఖ్య పాత్ర అన్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చే కమర్షియల్, అనుమానాస్పదంగా ఉన్న ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేయాలన్నారు. పోలీసులు ముఖ్యంగా పాఠశాల , జూనియర్ కళాశాల ఆవరణ లో ఉన్న అన్ని దుకాణాల పట్ల నిరంతర నిఘా, ఎప్పటికప్పుడు ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాల , జూనియర్ కళాశాల యాజమాన్యంతో మాట్లాడి అవగాహన సదస్సు కల్పించాలని కోరారు. మత్తు రహిత సమాజం నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రతి పాఠశాల కళాశాలలో ప్రహరీ క్లబ్ ల నిర్మాణం జరగాలని అని, వాటి ద్వారా మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ అదనపు డి.సి. పి సలీమా మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనాలను తనిఖీ చేసే కార్యక్రమం ముమ్మరం చేసి , ప్రభుత్వ , ప్రైవేటు రెసిడెన్షియల్ పాఠశాలలు , జూనియర్ కళాశాలల చుట్టు పక్కల అవరణాలల్లో ఉన్న ఏ ఒక్క పాన్ షాపు , సిగరెట్ విక్రయ దుకాణాల ఉండకుండా చూడాలని పోలీసు అధికారులు ఆదేశించారు. రద్దీగా , కూడలిలో ఉన్న ప్రతి ఒక్క పాన్ షాపు, సిగరెట్ విక్రయ దుకాణాల పట్ల ప్రత్యేక నిఘా అవసరం అని అన్నారు. అనుమానాస్పదంగా తిరిగే వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100 , టోల్ ఫ్రీ 1908 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు కోరారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆరీవో నారాయణ , జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఏ.సి.పిలు, నార్కోటిక్స్ , పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ 'జిల్లా' గా నన్నెందుకు చేయరు..? నాకేం తక్కువ.!

## కరీంనగర్లో కలిస్తే కరుణిస్తారా, కథనరంగమై పోరు చేయండి జిల్లా ఎందుకు కాదో చూద్దాం

**గతంలోనే హుస్నాబాద్ ను జిల్లా చేయాలని పోరుబాట పట్టారు**

**డీజేఎఫ్ జేపీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ చింతకింది సింగర్**

**అక్షరవిజేత హన్మకొండ జిల్లా బ్యూరో**

జిల్లా పరిధిలోని మండలాలు:

1హుస్నాబాద్ 2 అక్కన్నపేట 3 కోహెడ 4 బెజ్జంకి 5 గన్నేరువరం 6 చిగురు మామిడి 7 సైదాపూర్ 8 ఎల్కతుర్తి 9 భీమదేవరపల్లి 10 వేలేరు (కొత్త మండలాలు చేయడానికి అనువుగా ఉన్న గ్రామాలు) 11 రామవరం 12 ఇందుర్తి 13 వంగర 14 సముద్రాల వీటిని మండలాలుగా చేసినట్లయితే మొత్తం 14 మండలాలతో కూడుకొని జిల్లా కావడానికి అనుగుణంగా ఉన్నాయి. హుస్నాబాద్ జిల్లాకు నామకరణంగా పేర్లు: శ్రీ రేణుక ఎల్లమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, పీవీ నరసింహారావు, సింగరాయ అనే వాటిలో ఏదో ఒక పేరుతో జిల్లాగా నామకరణం చేయండి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఉన్నప్పుడు కరీంనగర్ జిల్లాలో నే నేను అతి పెద్ద నియోజకవర్గన్ని నాటి ఇందుర్తి నుండి నేటి హుస్నాబాద్ వరకు నేను ఎందరినో నాయకులను తయారు చేసి అసెంబ్లీకి పంపాను నేను శాసనసభాపక్ష నేతగా మంత్రిగా ఈ ప్రాంత ఓట్లతో గెలిచి ఎంపీగా పార్లమెంటుకు వెళ్లిన వారు ఉన్నారు ముఖ్యమంత్రిగా ప్రధాన మంత్రిగా పదవులు వరించిన నియోజకవర్గాన్ని పోరాటాల పోరు గడ్డను అమరవీరుల స్తూపంఆసియా ఖండంలోనే రెండో స్థానంలో ఉన్నాను నియోజకవర్గ కేంద్రంలో రేణుక ఎల్లమ్మ ఆలయం ఉంది ఇక్కడ ప్రతి ఏడాది రేణుకఎల్లమ్మ జాతర నెల రోజులపాటు జరుగుతూ ఉంటుంది ఇక్కడ ఎప్పుడు ప్రజలతో రద్దీగా ఉంటాను వేములవాడ తర్వాత రెండవ రాజరాజేశ్వరి ఆలయం పొట్లపల్లిలో ఉంది ఈ ఆలయం ఎప్పుడు భక్తులతో కిటకిటలాడుతూ రద్దీగా ఉంటుంది ఇది జిల్లాకు పుణ్యక్షేత్రాలుగా ఉపయోగపడతాయి తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్ల కాలంలో మహమ్మదాపూర్ గుట్టల్లో అమరులైన అనబేరి ప్రభాకర్ రావు తో పాటు సభ్యుల యొక్క స్తూపాలు ఇప్పటికి చిహ్నాలుగా ఉన్నాయి ఉమ్మాపూర్ గుట్టల్లో ఉన్నటువంటి మహాసముద్రం గండిని కలిగి యున్నాను నన్ను జిల్లా చేస్తే ఈ ప్రాంతం పర్యటక కేంద్రంగా ఉపయోగపడతాది మరి నాకేం తక్కువఅక్కన్నపేట మండలంలో గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్టును కలిగియున్నాను ఈ ప్రాజెక్టు నుండి కాల్వల ద్వారా దిగవనున్న రైతులకు నీరు అందిస్తాను రైతులు పంటలు పండించి వరి ధాన్యాన్ని నా దగ్గరలో ఉన్న పందిళ్ల మిల్లులకు ఎగుమతి దిగుమతి చేస్తారు ప్రజలకు నా నియోజకవర్గ రైతులు కూలీలు ఎప్పటికప్పుడు ఆహార ధాన్యాలను నియోజకవర్గ ప్రజలకే కాకుండా ఇక్కడ నుండి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు మరి నాకేం తక్కువ. కోహెడ మండలం ఈ ప్రాంతం నుండి మోయతుమ్మెద వాగు ప్రవహిస్తూ సింగరాయ ప్రాజెక్టులోకి నిరంధిస్తుంటాను ఈ ప్రాజెక్టు ద్వారా కొన్ని ఎకరాలకు నిరంధిస్తూ ఉంటాను దిగువనున్న రైతులు వరి ధాన్యం పంటలు పండించి నన్ను విలీనం చేసిన సిద్దిపేట జిల్లాకు ఎక్కువగా వరి ధాన్యాన్ని సరఫరా చేస్తున్నారు అదే నన్ను జిల్లానుచేస్తే మిదగ్గరకే నిను వస్తాను కదా అంతేకాకుండా పుష్యమి మాఘ అమావాస్య రోజున బస్వాపూర్ గుండారెడ్డిపల్లి కూరెళ్ళ తంగళ్ళపల్లి ఈ గ్రామాల సరిహద్దుల్లో ఉన్నటువంటి ఎత్తైన కొండ లోయలలో సింగరాయ జాతర జరుగుతూ ఉంటుంది ఈ జాతరకు తెలంగాణ నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి వస్తూ ఉంటారు ఈ ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా చేయటానికి అనుకూలంగా ఉందినేను కూడా ఆదాయం రావడానికి ఉపయోగకరంగా ఉన్నాను మరి నాకేం తక్కువ. బెజ్జంకి మండలం లోని శ్రీ




లక్ష్మీనరసింహస్వామి దేవాలయము ఉంది జాతర ప్రతి ఏడూ ఏప్రిల్ నెలలో నిర్వహిస్తూ ఉంటారు ఈ జాతర నెల రోజులు సాగుతూ ఉంటుంది ఇక్కడ కూడా నేను ఆదాయాన్ని సమకూర్చి పెడతాను ఇది కూడా పుణ్యక్షేత్రంగా ఉపయోగపడడానికి వీలుగా ఉంది మరి నాకేం తక్కువ. చిగురుమామిడి మండలంలో తిరుమల తిరుపతిలో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర ఆలయంతర్వాత సుందరగిరి లో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర ఆలయం రెండవదిగా చెప్పుకోవచ్చును ఇచ్చట కూడా ప్రతి



ఏడు వెంకటేశ్వర జాతర మహోత్సవాలు జరుగుతూ ఉంటాయి ఇక్కడ ఎప్పుడు వివాహ మహోత్సవాలు జరుగుతూ ఉంటాయి మరి నాకేం తక్కువ. సైదాపూర్ మండలం లోని సర్దార్ సర్వాయి పాపన్న నిలయముగా ఈ ప్రాంతంకేంద్ర భింబంగా ఉంటుంది అంతేకాకుండా ఎత్తయిన కొండలతో కూడుకొని యున్నాది ఈ ప్రాంతాన్ని విహారయాత్రగా చూడడానికి నేను పనికి వస్తాను మరి నాకేం తక్కువ. భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయం ఉంది ఇక్కడ సంక్రాంతి పండగ రోజున జాతర మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది ఈ కొత్త కొండ జాతర రాష్ట్ర చరిత్రలోనే చెప్పుకోదగ్గటువంటి చారిత్రాత్మక ప్రదేశంగా చెప్పుకోవచ్చును నేను కూడా ఆదాయం రావడానికి పుణ్యక్షేత్రానికి ఉపయోగపడతాను మరి నాకేం తక్కువ. సిద్ధిపేట హనుమకొండ కరీంనగర్ హుజూరాబాద్ జనగాం ఈ పట్టణాలకు మధ్యన హుస్నాబాద్ కేంద్రబింబంగా ఉన్నది హుస్నాబాద్ నుండీ ఈ ప్రాంతాలకు వెళ్ళాలంటే ఏటు చూసినగాని 40, 50కిలో మీటర్ల దూరంలో ఉంటుంది దూరప్రాంతాలకు వెళ్లలంటే నా హుస్నాబాద్ ప్రజలు ఇబ్బంది పడ్తున్నారు అందుకే నన్నుజిల్లా చేయమని కోరుకుంటున్నాను గతంలో కూడహుస్నాబాద్ ను జిల్లా చేయలని అప్పుడే ఈ ప్రాంత ప్రజలుకోరుకున్నారు ఇటు సిద్దిపేటఅని అటు కరీంనగర్ అనికలిపి నన్ను ఆగం చేస్తున్నారు కరీంనగర్లో కలిసిపోతారో హుస్నాబాదును జిల్లాగా చేసుకుని మురిసిపోతారో అది మీ ఇష్టం ఈ ప్రాంత ప్రజలను విద్యార్థులను యువతరాన్ని నాయకులను ప్రజాప్రతినిధులను తొలిసారిగా హుస్నాబాద్ నుండి ఎమ్మెల్యే గెలిచి మంత్రి గా కొనసాగుతున్న పొన్నం ప్రభాకర్ ను కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నీ మీ అందరినినేను కోరేది ఒక్కటే మీరందరూ కలిసి సాయి శక్తుల కృషిచేసినన్ను జిల్లాగా చేయగలరని కోరుకుంటున్నాను. ఇక ఉంటాను మీ అందరికీ సెలవు...

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

## రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి చెక్కుల మంజూరు కార్యక్రమాన్ని

## ప్రభుత్వం కొనసాగించాలి.



**అక్షర విజేత ఖమ్మం:**

జిల్లా బిఆర్ఎస్ పార్టీకార్యాలయం, తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ సిఫార్సుతో మంజూరైన 19,16,500/- లక్షల రూపాయలు విలువచేసే 56 చెక్కులను వివిధ లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మ్మెల్సీ , ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతామధుసూదన్మాట్లాడుతూగత పదేళ్ల కెసిఆర్ గారి పాలనలో నిరుపేదల కోసం వందలాది లక్షల రూపాయలు సీఎం సహాయ నిధి ద్వారా అత్యధిక శాతం సీఎం సహాయం ఇది చెక్కుల రూపం ద్వారా అందించడం జరిగింది. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు, విలువైన వైద్య సేవలు పొందిన అభాగ్యులకు సీఎం సహాయ నిధి అందరిని ద్రాక్షగా నిలిచిందని, కెసిఆర్ పాలనలో సీఎం సాయి నిధి ద్వారా ప్రతి ఒక్కరిని వంద శాతం ఆదుకునే ప్రయత్నం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రేవంత్ రెడ్డి పాలనలో కూడా బిఆర్ఎస్ పాలనలో కొనసాగించిన విధంగానే సీఎం సహాయ నిధి సహాయ సహకారాలు అవసరమైన పేదలకు అందించే ప్రయత్నం జరగాలని ప్రభుత్వాన్ని కోరారు. లక్షకు పైన ఖర్చయిన కేవలం 30 వేల రూపాయల లోపే సీఎం సహాయ నిధి ద్వారా సహకారం అందితే ఆ పేదల కుటుంబాలకి ఎంతవరకు లబ్ది జరుగుతుందో ఆలోచించాలని సూచించారు.




ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సీఎం సహా నిధికి అర్జీ పెట్టుకోవాలనుకున్న ప్రతి పేదవాడికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సహకారం అందుతుందని వారు తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సీఎం సహాయ నిధి సహకారం కోసం వస్తున్న ప్రతి ఒక్కరికి బాసటగా నిలుస్తూ... వారికి మేలును కల్పించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ కి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభినందనలు తెలిపారు. నిరుపేదలకు సీఎం సహాయ నిధి చెక్కులను అందించే కృషిగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కార్యాలయానికి తెచ్చే ప్రతి పేద వాడి అప్లికేషన్ కు మేలు జరిగే విధంగా తాతా మధుసూదన్ గారి కృషిని మరింత కొనసాగించాలని తెలిపారు. ఖమ్మం జిల్లాలో కేవలం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కార్యాలయంలో మాత్రమే నిరుపేదలకు అవసరమైన సిఎం సహాయ నిధి చెక్కులను అందజేసేందుకు నిరంతర ప్రక్రియను కొనసాగిస్తూ ఉండడం హర్షనీయమని, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ కి, వారి సిబ్బందికి మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ తన ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సిఫార్సుతో మంజూరైన 56 చెక్కుల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ నాయకులు పోట్ల శ్రీను, దేరంగుల బ్రహ్మం, ముత్యాల వెంకటప్పారావు, పోగుల శ్రీను, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, పాలేరు నియోజకవర్గ నాయకులు ఇంటూరి శేఖర్, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, సద్దాం షేక్ మరియు ఇతర ఖమ్మం, సత్తుపల్లి మధిర నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేర్ హాస్పిటల్ సహకారంతో

## వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**అక్షర విజేత ఖమ్మం:-**

బైపాస్ రోడ్డు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ప్రకృతి వైఫల్యం వల్లన ఇటీవలే సంభవించిన తీవ్ర వరదల వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు జగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేర్ హాస్పిటల్స్ సహకారంతో సుమారు 500 మందికి నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు . సందర్భంగా జగతి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మరియు ప్రెసిడెంట్ దుర్గా కళ్యాణి మాట్లాడుతూ జగతి ఫౌండేషన్ అనేది ఆరోగ్యం , విద్య మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించడంపై దీని యొక్క ప్రధాన లక్ష్యం అని అన్నారు . వరద బాధితులకు ఇచ్చిన కిట్ లో బియ్యం , పప్పు , నూనె , మసాలా దినుసులు , చక్కెర , గోధుమ పిండి , సబ్బులు వంటి నిత్యావసర వస్తువులు ఉన్నాయన్నారు . కేర్ హాస్పిటల్స్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ శ్రీ శలభ్ డాంగ్ మాట్లాడుతూ భారతదేశంలోని ప్రముఖ హెల్త్కేర్ ప్రొవైడర్లలో ఒకటైన కేర్ హాస్పిటల్స్ , బహుళ స్పెషాలిటీలలో అత్యుత్తమ - నాణ్యత వైద్య సేవలను అందించడానికి కట్టుబడి ఉందని , ఆరోగ్య సంరక్షణకు అతీతంగా, కేర్ హాస్పిటల్స్ సిఎస్ఆర్ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటుందని జగతి ఫౌండేషన్ తో కలిసి పని చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు . ముందు ముందు మరెన్నో సేవా కార్యక్రమాలకి మా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో జగతి ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ అబౌ బేకర్ , జాయింట్ సెక్రటరీ రామ చంద్ర , వాలంటీర్లు కిరణ్ కుమార్ , భవాని , పవన్ , నారాయణ కుమార్ మరియు కేర్ హాస్పిటల్స్ అసిస్టెంట్ జి ఎమ్ , సేల్స్ మార్కెటింగ్ మేనేజర్ బొల్లేపల్లి రామ కృష్ణ , ఖమ్మం ఏరియా సేల్స్ మేనేజర్ జి.నాగార్జున తదితరులు పాల్గొన్నారు .



# కాంగ్రెస్ సేవాదళ్ లో కష్టపడే ప్రతి కార్యకర్తకు అవకాశాలు వస్తాయి

**అక్షర విజేత ఖమ్మం:**
బ్రిటీష్ వలస పాలన నుండి స్వాతంత్ర్యం కోసం భారతదేశం చేసిన పోరాటంలో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ముఖ్యమైన పాత్ర పోషించింది. అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదల్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు అన్నారు. ఈరోజు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తల సర్వసభ్య సమావేశం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా అధ్యక్షులు సయ్యద్ గౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులు గా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షులు మంఖాల దాసు హాజరు అయ్యారు. ఈ సమావేశం లో నూతన కార్యవర్గ సభ్యుల నియామకాలు మరియు నవంబర్ 20వ తేదీన గాంధీభవన్లో జరగబోయే అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ శతాబ్ది ఉత్సవాల గురించి ఇతర అంశాలు చర్చించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఇంచార్జ మంఖాల దాసు తో కలిసి మాట్లాడారు. బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ సేవాదళ్ ను పటిష్టం చేయాలన్నారు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ సూచన మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు నాడు అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఒక ప్రధాన మలుపుకు నాంది పలికింది అన్నారు. నాడు బ్రిటిష్ పాలకుల దుష్ట పాలన విముక్తి కోసం అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ ఉద్యమం చేస్తే.. నేడు రాహుల్ గాంధీ బీజేపీ ముక్త భారత్ కోసం భారత్ జోడో న్యాయ యాత్ర చేస్తున్నారు అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మరియు ఇతర మంత్రి కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన మొదలుపెట్టిన పది



నెలల్లోనే ఎన్నో అద్భుతాలు చేశారన్నారు ఒకవైపు అభివృద్ధి ఒకవైపు సంక్షేమం చేస్తూనే నిరుద్యోగాలకు ఉద్యోగ కల్పన విద్యార్థులకు నాణ్యమైన విద్య ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారు అన్నారు మూసి ప్రక్షాళన, ఫోర్త్ సిటీ , హైడ్రాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి దయాకర్ రావుమరియు పాలేరు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మధిర నియోజకవర్గ అధ్యక్షులు సుబ్బారావు సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు నగేష్ వైరా నియోజకవర్గ అధ్యక్షులు బౌసింగ్ గారు మరియు మున్నా పాషా గారు బడే మియా గారు జానీ ఎస్.కె గౌస్ అహ్మద్ అబ్దుల్ ఆహాద్ వసీం ముజాహిద్ సీనియర్ నాయకులు జహీర్ గంగా బాబురావు శ్రీను ఎస్ కే జానీ శివరాం రుక్లోద్దీన్ బాలు రాజ్యం ముజాహిద్ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు సేవాదళ్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## హైడ్రాకు విస్తృత అధికారాలు ఎందుకు? ఆర్డినెన్స్ పై వివరణ ఇవ్వండి

# ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

**అక్షర విజేత నేలకొండపల్లి (శివాజీ )**
హైడ్రాకు విస్తృతాధికారాలు ఎందుకు కల్పించారో వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. హైడ్రాకు విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ ను సవాల్ చేస్తూ దాఖలైన పిల్ పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె. శ్రీనివాస రావుతో డివిజన్ బెంచ్ శుక్రవారం విచారణ చేపట్టింది. హైడ్రాకు విస్తృతాధికారాలు కల్పిస్తూ జారీ చేసిన ఆర్డినెన్స్ పై వివరణ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రతివాదులైన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శులకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణలోగా కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. కాగా, హైడ్రాకు విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ 4ను సవాలు చేస్తూ మాజీ కార్పొరేటర్ మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి కుమారుడు) హైకోర్టులో పిల్




దాఖలు చేశారు. ఆర్డినెన్స్ చట్టవిరుద్ధమని, దాన్ని సస్పెండ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

## సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలి.

## ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్ లలో అధికారులు, సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ శనివారం ఆదిభట్ల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను, రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని వారికి సూచించారు.



## ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాల అభివృద్ధిలో కనకరాజు పాత్ర చాలా గొప్పది

## గుస్సాడి కనకయ్య నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
ఆదివాసుల యొక్క సాంస్కృతి సంప్రదాయాలలో ముఖ్యభాగమైనటువంటి గుస్సాడి నృత్యాన్ని అభివృద్ధి చేసి మరొక తరానికి అందించిన గొప్ప వ్యక్తి కనకరాజు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ తెలియజేశారు గుస్సాడి నృత్య అభివృద్ధిలో కనకరాజు చేసిన కృషికి గాను ప్రభుత్వం వారికి పద్మశ్రీ పురస్కారంతో





సత్కరించింది దీనికిగాను వారు గుసాడి కనకయ్యగా సుపరిచితులయ్యారు కనకరాజు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు అనంతరం మార్లవాయిలో వారి పార్థివదేహానికి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం తెలియజేశారు ఆదివాసుల సంస్కృతి అభివృద్ధిలో ముఖ్యులైన పద్మశ్రీ పురస్కారం గ్రహిత అయినటువంటి కనకరాజు అంతక్రియలను ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో నిర్వహిస్తునట్టు తెలియజేశారు అనంతరం ప్రభుత్వ అధికారిక లాల్చనాలతో నిర్వహించిన అంతక్రియ కార్యక్రమాలలో పాల్గొన్నారు

## పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ, రక్తదాన శిబిరం

**- మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా నిర్వహణ**
**- వివరాలు వెల్లడించిన పీఎస్ఆర్ యూత్ అధ్యక్షుడు దుంపల రవికుమార్**



**అక్షర విజేత నేలకొండపల్లి (శివాజీ )**
ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినం పురస్కరించుకుని ఈనెల 28న ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం నుంచి రోటరీనగర్, ఇందిరానగర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా ఖమ్మం ప్రధాన ప్రభుత్వాస్పత్రి వరకు పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పీఎస్ఆర్ యూత్ నగర అధ్యక్షులు దుంపల రవికుమార్ పేర్కొన్నారు. ఉదయం 10.00గంటలకు ఈ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ర్యాలీ అనంతరం ప్రభుత్వాస్పత్రి ఆవరణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరువుతారని తెలిపారు. కావున పీఎస్ఆర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీ, రక్తదాన శిబిరాలను విజయవంతం చేయాలని దుంపల రవికుమార్ కోరారు.

## తిప్రస్పల్లి గ్రామ శివారులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన డా. వాకిటి శ్రీహరి



**అక్షర విజేత... నారాయణపేట జిల్లా/ ఉట్కూర్**
ఉట్కూర్ మండలంలోని తిప్రాస్ పల్లి గ్రామ శివారులో పత్తికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు సరిపడ గిట్టుబాటు ధరలతో పత్తిని కొనుగోలు చేయనున్నారని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్యనాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున హాజరైయ్యారు.

## అయుధాలపైవిద్యార్థులకు అవగాహన - ఎస్ఐ శంకర్



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:**
పోలీసు సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శనివారం పెద్దశంకరంపేట పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయుధాల పనితీరు, పోలీసుల విధులు, రికార్డులు, కమ్యూనికేషన్ సిస్టం, లాకప్, ఎఫ్ఐఆర్, డయల్-100 తదితర అంశాలపై ఎస్ఐ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఆయుధాలు చట్టాలపై అవగాహన అవసరమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుజ్జారి రవి విద్యార్థులకు 500 పై అవగాహన కలిగించినందున ఎస్ఐ మరియు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సునిత, విట్టల్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ రూరల్ ఎస్ఐగా పని చేసిన సోనియా సస్పెన్షన్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో గతంలో ఎస్సైగా విధులు నిర్వహించిన సోనియా మరియు అదే పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్ఐ ఆర్ మను మరియు ఇద్దరు హెడ్ కానిస్టేబుల్ జె ఉమేష్, ఆర్ రమేష్ లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన మల్టీ జోన్ వన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ గతంలో కాగజ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహించిన సోనియా ఒక కేసు విషయంలో అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ విచారణ జరిపి ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా మల్టీ జోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు

# ఘనంగా పాషా, నరహరిల 35 వ వర్ధంతి వేడుకలు.

## పాషా, నరహరిల స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేస్తాం.సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సామెల్.

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**
భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) సీపీఎం ఇబ్రహీంపట్నం మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో ఎర్రజెండా ముద్దు బిడ్డలు కామ్రేడ్ మహబూబ్ పాషా, నరహరిల 35వ వర్థంతి సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.సామెల్ మాట్లాడుతూ పేదల కోసం నిరంతరం పోరాడిన యోధులు, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈప్రాంతంలో వేలాది మంది పేద ప్రజలకు భూములు పంచారని, వెట్టిచాకిరి, కుల వివక్షతకు వ్యతిరేకంగా, భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజలను కూడగట్టి పెద్ద ఎత్తున పోరాటాలు నడిపారని గుర్తు చేశారు. పాషా నరహరి లకు ప్రజల్లో లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీ, ఆర్ఎస్ఎస్ గుండాలు దారికాసి అతిదారుణంగా హత్య చేశారన్నారు. నాయకులను చంపినంత మాత్రాన ఎర్రజెండాను అంతం చేయడం ఎవరి వల్ల కాలేదని అన్నారు. కమ్యూనిస్టులు నాడు ప్రజలకు భూములు పెంచితే నేటి పాలకులు ప్రజల నుంచి ఆ భూములను బలవంతంగా లాక్కుంటున్నారని అన్నారు. పాషా నరహరి ల స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని బలమైన పోరాటాలు



చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిహెచ్.జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి సీహెచ్.ఎల్లేష్, మండల కార్యవర్గ సభ్యులు పి.జగన్, సీహెచ్.బుగ్గరాములు, టీ.నర్సింహ్మా, అమనగంటి వెంకటేష్, చెనమోని శంకర్, సీనియర్ నాయకులు చీమల ముసిలయ్య, ఎర్పుల వీరేషం, యెలమోని స్వప్న, షఫీ ఉన్నిసా, యాదగిరి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# గుస్సాడీ కనకరాజు అసామాన్యుడు.. ఆయన మరణం తీరని లోటు:బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
జైనూర్: గుస్సాడీ నృత్య కళాకారుడు పద్మశ్రీ అవార్డు గ్రహిత కనకరాజు మృతి గుస్సాడీ నృత్య కళాకారులకు ఆదివాసి సమాజానికి తీరని లోటని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత రెడ్డి అన్నారు ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం మర్లవాయి గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్కతో కలిసి కనకరాజు పార్తివదేహానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గుస్సాడీ నృత్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయటంతో పాటు తెలంగాణ కళలను





సంస్కృతి సంప్రదాయాలను కాపాడిన కనకరాజు అసామాన్యుడని ఆయన మరణం తీరని లోటని విచారం వ్యక్తం చేశారు గుస్సాడీ నృత్య ప్రదర్శనలతో పాటు ఇతరులకు నేర్పించటంలోనూ కనకరాజు తన విశేష సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు అంతరించిపోతున్న ఆదివాసీల కళను దేశ వ్యాప్తంగా అందరికీ పరిచయం చేసిన అరుదైన కళాకారుడని కొనియాడారు నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి నవీన్ రెడ్డి మావల మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# మిడ్జిల్ తాసిల్దార్ కార్యాలయంలో పనివేళలో నిద్రిస్తున్న ఉప తాసిల్దార్

**అక్షర విజేత:మిడ్జిల్ :**
మిడ్జిల్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా విధి నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగి గాఢంగా నిద్రిస్తున్నాడు. ఈ విషయం స్థానిక పత్రిక విలేకరు తన ఫోన్ తో కెమెరాలో వీడియో తీసినాడు. ఈ విషయంపై కార్యాలయ సిబ్బంది మరియు డిప్యూటీ తాసిల్దార్ బలవంతంగా పత్రిక విలేఖరి యొక్క ఫోను తీసుకొని అతనిని బెదిరించినారు. ఫోటోలు వీడియోలు తొలగించమని పలు రకాలుగా భయభ్రాంతులకు గురి చేసినారు. ప్రజాస్వామ్య దేశంలో ఒక ప్రభుత్వ ఉద్యోగి కార్యాలయ సమయంలో కార్యాలయంలో నిద్రిస్తుంటే అతనిని ప్రశ్నించే హక్కు లేదా అని స్థానిక రిపోర్టరు తన ఆవేదనను వ్యక్తం చేసినాడు.ఈ విషయంపై కలెక్టర్ స్పందించాలని వెంటనే చర్య తీసుకోవాలని తనకు పై వ్యక్తి నుంచి రక్షణ కల్పించాలని ప్రార్ధించినాడు. దీనికి సంబంధించిన వీడియో సాక్ష్యం నా దగ్గర ఉందిఅని రిపోర్టర్ తెలియజేసినాడు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.

**అక్షర విజేత ఖమ్మం:-**
రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు ప్రత్యేక యాప్ ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని , రాజకీయ పార్టీలు, ప్రాంతాలు అనే బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం రూపొందించిన యాప్‌ను శనివారం సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పరిశీలించారు. ఈ యాప్‌లో ఒకటి రెండు





మార్పు చేర్పులను మంత్రి సూచించారు. మంత్రి సూచనల ప్రకారం యాప్‌లో కొన్ని మార్పులు చేసి వచ్చే వారంలో యాప్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొద్దిరోజుల్లోనే రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తామని, ఇందుకు కావలసిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలను దృష్టిలో పెట్టుకొని యాప్‌లో తెలుగు వెర్షన్ ఉండేలా చూడాలని సూచించారు. లబ్దిదారుల ఎంపిక నుంచి ఇందిరమ్మ ఇండ్లు పూర్తయ్యేవరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని వీలైనంతవరకు వాడుకోవాలని సూచించారు. ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని, దీనిని దృష్టిలో పెట్టుకొని అధికార యంత్రాంగం పనిచేయాలన్నారు.

## దేవరకొండ నియోజకవర్గం దూడ అమ్మెరమ్మ మృతి బాధాకరం నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్..



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
నేరడుగొమ్ము మండలం వైజక్ కాలని గ్రామ మాజీ సర్పంచ్ దూడ బావోజి తల్లి దూడ అమ్మెరమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం నేరడుగొమ్ము మండలం వైజక్ కాలని గ్రామంలో ఆమె మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... అమ్మెరమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అమ్మెరమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట మాజీ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బాణావత్ హన్మ నాయక్, పల్స వెంకటయ్య,అరెకంటి రాములు, వడ్త్య బాలు, కుంభం నరేష్,%ాఖ%.బషీర్,రమావత్ తులిసిరామ్,తదితరులు ఉన్నారు.

## దేవరకొండ ట్రైనీ సివిల్ సర్వీస్ల బృందం పర్యటన...



**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
దేవరకొండలో ట్రైనీ సివిల్ సర్వీస్ ల బృందం అర్బన్ డెవలప్మెంట్, వివిధ రకాల సంక్షేమ పథకాలపై శనివారం విశ్లేషణ పర్యటన చేశారు. ఈ పర్యటనలో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రిసోర్స్ పార్క్ మహిళా సంఘాల సభ్యులతో ఇంట్రాక్టింగ్ మీటింగ్, మున్సిపల్ ఆఫీసులో వివిధ సెక్షన్ అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ జిల్లా నల్గొండ పశువుల కాపరిపై ఎలుగుబంటి దాడి...

**అక్షరవిజేత, దేవరకొండ రూరల్**
నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలం ఉడిమిళ్ళ గ్రామ సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో అంజయ్య అనే పశువుల కాపరి తన పశువుల మందను ఉదయం చూసి తిరిగి వస్తున్న క్రమంలో



అకస్మాత్తుగా ఎలుగుబంటి దాడి చేసింది. దీంతో అతనికి తీవ్ర గాయాలు కాగా, గ్రామస్థుల సహాయంతో ఆస్పత్రికి తరలించారు. నల్గొండ జిల్లా కాసరాజ్ పల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ ఘటనతో ఉడిమిళ్లలో భయానక వాతావరణం నెలకొంది.

## ప్రాణహితలో ముగ్గురు యువకుల గల్లంతు



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండలం సోమిని గ్రామం సమీపంలోని ప్రాణహిత నదిలో ముగ్గురు ఇంటర్ చదువుతున్న యువకులు ప్రాణహిత నదిలో స్నానానికి వెళ్ళి గల్లంతు అయ్యారు. శనివారం మండల కేంద్రానికి చెందిన ఐదుగురు ప్రాణహిత నదిలో స్నానానికి దిగగా ఇద్దరు ఒడ్డుకు చేరారు మరో ముగ్గురు గల్లంతు అయినట్టు సమాచారం గల్లంతు అయిన యువకుల కోసం గ్రామస్తులు గాలిస్తున్నారు ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## పొంగలేటి జన్మదినం సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్, ఖమ్మం నందు మెగా రక్తదాన శిబిరం

**అక్షర విజేత ఖమ్మం:-**
యువజనకాంగ్రెస్ పాలేరు నాయకుడు సురేష్ నాయక్ ఆద్వర్యంలో 28 ఉదయం 11 గంటలకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శినన్న జన్మదినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం కలదు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శినన్న అబిమానులు పెద్ద ఎత్తున ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి. ప్రింట్ మీడియా మిత్రులు ఈ సేవ కార్యక్రమం కవర్ చేయగలరని విజ్ఞప్తి.



# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దీపావళి నజరానా

**25 కిలోల బియ్యం ఒక జత బట్టలు దీపావళి కానుక**

**కానుకల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్ తో పాటు పలువురు కౌన్సిలర్లు**

**పారిశుద్ధ్య కార్మికులకు ఇంత గౌరవం దక్కినందుకు హర్షం వ్యక్తం**

**కానుకల పంపిణీకి మూలకర్త 25 వ వార్డు కౌన్సిలర్ గడ్డం మాధురి నందకిషోర్**



**అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో చీఫ్:**
మాధురి నంద కిషోర్ ఒక బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టారని పారిశుద్ధ్య కార్మికులకు 25 కిలోల బియ్యము, ఒక జత బట్టలు ఇవ్వడం చాలా మంచి అభిప్రాయం అని, సంతోషకరమైన పని చేశారని అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో గల పద్మావతి కాలనీలో శ్రీ వాసవి ప్రింటర్స్ వద్ద 25 వ వార్డు కౌన్సిలర్ గడ్డం మాధురి నందకిషోర్ రాబోవు దీపావళి పండుగ సందర్భాన్ని పురస్కరించుకుని గత ఐదు సంవత్సర కాలాలుగా తమ కౌన్సిలర్ వార్డు పరిధిలో విశేషమైన పారిశుద్ధ్య సేవలు అందించిన పట్టణ మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు దీపావళి నజరానాగా 25 కిలోల బియ్యం, ఒక జత బట్టలుఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి విచ్చేసినఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవులు పారిశుద్ధ్య కార్మికులకు తమ చేతుల మీదుగా దీపావళి నజరానాను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి మాట్లాడుతూ యువత దానగుణాన్ని అలవర్చుకోవాలని నందకిషోర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ప్రశంసించదగ్గ విషయమని అన్ని రకాలుగా గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతో పాటుపట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్,కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్,కాను అంతయ్య, రెటికల్ నందీశ్వర్ ,మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులైన బెజూగం రమేష్, ఏంసాని శ్రీనివాసులు,పెద్ది రాము,గడ్డం ఆంజనేయులు,అశోక్, పోశెట్టి,శ్రీశైలం,తిరుపతయ్య, ఎల్కుర్తి వీరేష్, ఆర్ఎంపి సుజిత్, ప్రకాష్ గౌడ్,బహదూర్ గూడ శ్రీనివాసులు, మున్సిపాలిటీ పారిశుధ్య కార్మిక సిబ్బంది, మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# యావత్ దేశానికే ఆయిల్ ఫామ్ హబ్ గా తెలంగాణ

## పామాయిల్ సాగు తో రైతులను రాజు గా మార్చిన మంత్రి తుమ్మల.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆయిల్ ఫామ్ రైతాంగం



**అక్షర విజేత ఖమ్మం:** .తెలంగాణ లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ పై అధ్యయనం కోసం మలేషియా లో మూడు రోజుల పర్యటన.ఆయిల్ పామ్ సాగు సాంకేతిక పద్ధతులు ...ప్రాసెసింగ్ ప్లాంట్స్ నిర్వహణ....రిఫైనరీ ప్లాంట్స్ పరిశీలన.
ఆయిల్ పామ్ సాగు తో రైతన్న ఇంట సిరులు పంట.యావత్ దేశానికే ఆయిల్ పామ్ హబ్ గా తెలంగాణ.వ్యవసాయ శాఖ మంత్రి గా భవిష్యత్ తరాలకు బాటలు వేస్తున్న తుమ్మల.తెలంగాణ లో ఆయిల్ పామ్ సాగు ఆద్యుడు గా తుమ్మల తనదైన చరిత్ర.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ కోసం ఆయిల్ పామ్ సాగు లో సాంకేతిక సాగు పద్ధతులు ప్రాసెసింగ్ ప్లాంట్స్ రిఫైనరీ ప్లాంట్స్ నిర్వహణ ఏర్పాటు పై అధ్యయనం కోసం మలేషియా లో మూడు రోజుల పాటు స్టడీ టూర్ చేసారు.వ్యవసాయ ఉద్యానవన శాఖల అధికారులు తో కలసి మలేషియా వ్యవసాయ శాఖ మంత్రి తో పాటు పలువురు ఆయిల్ పామ్ రంగంలో ఉన్న కంపెనీల వారిని కలిశారు.
కౌలాలంపూర్ లో ప్లాంటేషన్ కమోడిటీస్ ఇండస్ట్రీ మంత్రి జోహరి ఘనీ తో సమావేశం అయ్యారు.మ్యాట్రేడ్ చైర్మన్ రీజల్ మెరికాన్ తో సమావేశం అయ్యారుపహాంగ్ రాష్ట్రం జెరంటూట్ లో ఆయిల్ పామ్ సీడ్ గార్డెన్ ఆర్ అండ్ డీ సెంటర్ పరిశీలించారుపుత్రజయ లో మలేషియా వ్యవసాయ శాఖ మంత్రి తో సమావేశం అయ్యారు.సేలాంగర్ లో ఆయిల్ పామ్ హార్వెస్టింగ్ ఇక్విప్ మెంట్ ఫీల్డ్ డెమో పరిశీలన చేసారు.నాడు పూజ్యులు ఎన్టీఆర్ చేతుల మీదుగా నాటిన పామాయిల్ మొక్క.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పామాయిల్ సాగు ప్రస్థానం లో తొలి మొక్క పూజ్యులు ఎన్టీఆర్ నాటారు.నాడు మంత్రిగా ఉన్న తుమ్మల పామాయిల్ సాగు విస్తరణ లో గత నలభై ఏళ్లు గా ఎంతో కృషి చేస్తున్నారు.పదవులు శాశ్వతం కాదు చేసిన మంచి పనులే చరిత్రలో నిలుస్తాయి.....మంత్రి తుమ్మల.రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాదు చేసిన మంచి పనులే చరిత్రలో నిలుస్తాయని మంత్రి తుమ్మల సంకల్పం.నలభై ఏళ్ల రాజకీయ జీవితం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ప్రతి పల్లెకు రహదారి ఏర్పాటు తో ప్రగతి బాట పట్టించారు.తుమ్మల రెండు అంశాలు అజెండాగా తీసుకున్నారు.1.... రహదారులు2.......వ్యవసాయం .. ఏ గ్రామానికైనా విద్యా వైద్యం మార్కెటింగ్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలంటే రహదారులు కీలకం అని నమ్మారు.రహదారి ఉంటేనే పల్లెలు ప్రగతి బాట పడతాయని సంకల్పం తో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ప్రతి పల్లెకు రహదారి డబుల్ రోడ్లు జాతీయ రహదారుల తో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రగతి బాటలో దూసుకు పోతుందంటే తుమ్మల లాంగ్ విజన్ కారణం.రైతు బిడ్డగా రైతుగా మట్టినే నమ్ముకున్న రైతులు సాంప్రదాయ వ్యవసాయం లో చితికి పోయి ఆత్మహత్య లతో రైతన్న ఇంట విషాద శోకాలు విని చలించి పోయిన తుమ్మల తానొక్కడే కాదు తోటి రైతులు లాభాలు వచ్చే పంటలు సాగు చేయాలనే సంకల్పం తో ఆయిల్ పామ్ సాగు విస్తరణ కు నలభై ఏళ్లుగా రైతాంగం తలరాత మార్చే యజ్ఞం చేస్తున్నారు తుమ్మల.ఆ యజ్ఞ ఫలాలు యావత్ తెలంగాణ లో లక్షలాది మంది రైతులు కుటుంబాల్లో సిరులు కురిపించే లా ఆయిల్ పామ్ సాగు విస్తరణ లో వ్యవసాయ శాఖ మంత్రి గా తుమ్మల తనదైన ముద్ర వేస్తున్నారు.రాజకీయాల్లో భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తోఎన్టీఆర్ ఇచ్చిన రాజకీయ అవకాశం తో చంద్రబాబు కేసీఆర్ రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రి గా కేవలం పదవీ కాంక్ష కాకుండా తనకున్న అధికారం తో లక్షల మంది రైతుల తలరాత మార్చాలనే తుమ్మల పట్టుదల సాకారం అవుతున్న వేళ యావత్ దేశానికే కే తెలంగాణ ఆయిల్ పామ్ హబ్ గా మారే రోజులు సమీపంలోనే ఉన్నాయి.పదవులు శాశ్వతం కాదు చేసిన మంచి పనులే చరిత్రలో నిలుస్తాయని చెప్పడానికి ఆయిల్ పామ్ సాగు విస్తరణ లో మంత్రి తుమ్మల ప్రస్థానం ఓ చరిత్ర.

# తాటిపెల్లి గురుకుల విద్యార్థినిలకు భూగర్భ జలాలపై అవగాహన

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**
మల్యాల మండలం తాటిపెల్లి గ్రామం లోని గురుకుల పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థినులకు శనివారం భూగర్భ జల శాఖ మరియు సహాయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహనా సదాస్సు నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జగిత్యాల జిల్లా భూగర్భ జల శాఖ అధికారి గంగ నర్సింహా హాజరై పారిశ్రామిక అవసరాల కోసం వాడే నీటి కొరకు కచ్చితంగా సెస్ చెల్లించాల్సిందిగా పారిశ్రామిక వేత్త లకు సూసించడం జరిగిందని భూగర్భ జలల పరిమిత వినియోగం అభివృద్ధి గురించి వివరించారు.సహాయ స్వచ్ఛంద సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వంగ రాజకమల్ రెడ్డి మాట్లాడుతూ భూగర్భ జలల అభివృద్ధి కోసం ఇంకుడు గుంతలు నిర్మించు కోవాలని సూచించారు అలాగే ఫామ్ ఫాండ్స్,రాక్ ఫిల్ డ్యామ్ లు,కాంటూర్ కంధకాలు నిర్మించుకోవాలని సూచించారు.రైతులు వాలుకి అడ్డంగా దుక్కులు చేసుకోవాలని రైతులకు పలు సూచనలు చేసారు.కైలాష్ సత్యర్థి చైల్డ్ ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ భూమేష్ భూగర్భ జలల పరిమిత వినియోగం గురంచి విద్యార్థినిలకు అవగహన కల్పించారు.గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మానస మాట్లాడుతూ విద్యార్థినిలకు నీటి పొదుపుపై అవగహన కల్పించారు.ఈ కార్యక్రమం లో భూగర్భ జల శాఖ అధికారులు రాజ్ కుమార్,రవీందర్,కుమార్,సహాయ సంస్థ సిబ్బంది లత,ప్రసాద్,లహరి,మరియు చైల్డ్ లైన్ సిబ్బంది అలాగే డిస్టక్ ఉమెన్స్ హబ్ సిబ్బంది, కళాశాల యాజమాన్యం,పోలీస్ శాఖ సిబ్బంది, మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.



# ఆసిఫాబాద్: ఎస్టీఎఫ్ అండర్ 19 కబడ్డీ పోటీలకు జిల్లా విద్యార్థి



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
రాష్ట్ర స్థాయి ఎస్టీఎఫ్ అండర్ 19 కబడ్డీ పోటీలకు ఆసిఫాబాద్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చుంచు వంశీకృష్ణ మంచి ప్రతిభ కనబరిచారు వచ్చే నెల 2, 4 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ జూలురు యాదగిరి ఎస్వీపి అబ్దుల్ రహీం సంతోషం వ్యక్తం చేశారు శనివారం విద్యార్థిని వారు అభినందించారు

**నేడు వెడ్మ రాము 37వ వర్ధంతి నివాళులు అర్పించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మరియు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**
ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండల కేంద్రంలో ఆదివాసీ గిరిజనుల ఆరాధ్య దైవం వెడ్మ రాము 37వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి మరియు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కలిసి వెడ్మ రాము విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారుఈ సందర్భంగా ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మి మాట్లాడుతూ కొమురం భీం తో అనుచరులుగా కలిసి పోరాడిన ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన యోధుడు అలుపెరుగని పోరాటం చేసిన గిరిజన నాయకుడు వెడ్మ రాము అని ఆమె అన్నారు నిజాం నవాబుల నిరంకుశ పాలనలో ఉద్యమానికి నిలిచిన వెడ్మ రాము అని ఆయన అన్నారు వెడ్మ రాము కుటుంబ సభ్యులు ఎక్కడున్నా శనివారం తిర్యాని కి వచ్చేసి ఈ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొంటారని ఎమ్మెల్యే కోవా లక్ష్మి చెప్పారు చరిత్రను భావి తరాలకు అందించటానికి అందరు కలసికట్టుగా తోడ్పడాలని ఆమె సూచించారుఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు వెడ్మ రాము వారసులు ఆదివాసీ నాయకులు జిల్లా అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీడీ కార్మికుల హామీలు అమలు చేయాలి సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**
మల్యాల మండల కేంద్రంలో బీడీ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) అధ్వర్యంలో జిల్లాస్థాయి రెండవ మహాసభను బీడీ కార్మికులు శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు.జిల్లా శాఖ 2 వ మహాసభకు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరయ్యారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ కార్మికులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని బీడీ కార్మికులకు కనీస వేతనాలు,జీవో,బీడీ పరిశ్రమ విధించిన ఆంక్షలు, డేంజర్ గుర్తులను తొలగించాలని, జీఎస్టీ పనులను తగ్గించాలని,నెలకు 26 రోజుల పని కల్పించాలని,కేంద్ర ప్రభుత్వ ఈపీఎఫ్ ట్రస్ట్ బోర్డ్ నుండి కార్మికు ర్యాలీ రాజీనామా అనంతరం చెల్లించే కనీస పెన్షన్ 6000 రూపాయలు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా అన్ని వర్గాల కార్మికులకు సిబ్బందికి జీవన భృతి 4000 ఇవ్వాలన్నారు. కార్మికులకు గతంలో మాదిరిగా ప్రతినెల కూలీ డబ్బులు కంపెనీ ద్వారా చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీడీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవర్ధన్,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షురాలు కొక్కుల శాంత,కార్యదర్శి సమ్మయ్య,నాయకులు అశోక్,భూమయ్య,రాములు,ముత్రం,మౌలాన,రాధ, కిరణ్,దేవదాస్,రమ,అనసూర్య,తదితరులు పాల్గొన్నారు.



